క్లుప్తంగా

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



నడికూడ: విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని పులిగిల్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన దయ్యాల లింగమూర్తి తన వ్యవసాయ భూమి వద్ద మేత కోసం దుక్కిటెద్దును తీసుకెళ్లాడు. పచ్చిక మేస్తున్న క్రమంలో విద్యుత్ తీగకు తగలడంతో దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతి చెందింది. దుక్కిటెద్దు విలువ రూ. 40 ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

ఉప్పల్‌ను మండల కేంద్రంగా ప్రకటించండి



కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌ను నూతన మండలంగా ప్రకటించాలని మండల సాధన పోరాట సమితి నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వినోద్ కుమార్ జేఏసీ నాయకులు అందజేసిన వినతిపత్రాన్ని వెంటనే సీఎం చాంబర్‌కు పంపించినట్లు తెలిపారు. జేఏసీ కన్వీనర్ నాయినేని తిరుపతిరావు, కో కన్వీనర్ సయ్యద్ ముజీబ్ హుస్సేన్, సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మారపెల్లి నవీన్‌కుమార్, సభ్యులు ఎర్రబెల్లి శ్రీధర్‌రావు, మొండెద్దుల రాజమౌళి రాజు ఉన్నారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డికి వినతి



పరకాల: పట్టణంలో పీఆర్టీయూ (టీఎస్) భవన నిర్మాణానికి నిధులు కేటాయించడంతో పాటు స్థలం కేటాయించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన సంఘం నాయకులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారిని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఆ సంఘం పరకాల, నడికూడ మండలాల అధ్యక్షులు మోడెం రాజేందర్‌బాబు, గొరిసెట్టి శ్రీధర్, ప్రధాన కార్యదర్శులు గొల్ల రాజ్‌కుమార్, అచ్చ సుదర్శన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, మంత్రి లింగమూర్తి, దగ్గు తిరుపతిరావు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

హిందీ భాషా దినోత్సవం

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించారు. పాటలు నృత్యాలు, చేయడంతో పాటు హిందీ అక్షరమాలతో వివిధ రకాలైన మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. హిందీ భాషలో ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి హిందీ భాషా గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు ఫరిదా, లలిత, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

తరలిరావాలి

శాయంపేట : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించిన వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి గురువారం ప్రకటనలో కోరారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు.

18నుంచి గణపతి నవరాత్రోత్సవాలు

హన్మకొండ కల్చరల్: వేయిస్తంభాల దేవాలయంలో ఈనెల 18నుంచి 26వ తేదీ వరకు శ్రీ ఉత్తిష్ఠ గణపతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, నగర సీపీ రంగనాథ్‌ను ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, ఈఓ వెంకటయ్య గురువారం కలిసి వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈమేరకు వారికి ఆహ్వాన ప్రతికను అందజేశారు. అనంతరం గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ దేవాలయంలోని మూల మహాగణతికి తొమ్మిది రోజులు విశేష అలంకరణలు, ప్రతిరోజు గణపతి హోమం, రుద్రహోమాదులు, నిత్యాన్నప్రసాదాల వితరణ, తెలంగాణ భాష సాంస్కృతికశాఖ సౌజన్యంతో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పాల్గొనాలని కోరారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- కొనసాగుతున్న 'పోషణ మాసోత్సవం'
- అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన సదస్సులు



దామెర : ఊరుగొండ ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



కమలాపూర్ : మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శిరీష

దామెర: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని ఊరుగొండ రైతు వేదికలో దామెర, ఆత్మకూర్ సెక్టార్ల ఆధ్వర్యంలో గురువారం పోషణమాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, అవగాహన సదస్సు, పోషకాహారంపై ప్రతిజ్ఞ, సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు, గుడ్లు, మాంసహారం అధికంగా తీసుకోవాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణులు తీసుకునే ఆహారంపై బిడ్డ ఎదుగుదల ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సామాన్యులకు అందుబాటులో దొరికే బెల్లంతో తయారుచేసిన పదార్థాలు తీసుకుంటే రక్తహీనత సమస్యను అధిగమించవచ్చని అన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీపీఓ సంతోష్, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, ఉమెన్‌హబ్ జిల్లా కోఆర్డినేటర్ కల్యాణి, సూపర్‌వైజర్లు పద్మావతి, జంగం రాణి, ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు గండు రాము, సర్పంచ్‌లు గోగుల సత్యనారాయణరెడ్డి, పురాణం రాజేశ్వరిఈశ్వర్, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ ప్రభ, రమేష్, వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది శ్రీదేవి, వినీల, దామెర, ఆత్మకూర్ మండలాల అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్: ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పల్ 2, 4వ అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణమాసం నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ కూరగాయలు, పండ్లలో పోషక విలువలు అధికంగా ఉంటాయని, వాటిని తీసుకోవడం ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగులకు ఉపయోగపడుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై దృష్టి వహించాలన్నారు. బాలింతలు అంగన్‌వాడీల, వైద్య సిబ్బంది సూచనలు పాటించాలన్నారు. ఇళ్లల్లో కూరగాయల చెట్లు పెంచుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా నిర్వహించే బరువు, ఎత్తు, గ్రోత్ కార్డుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, కల్పన, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే



పార్టీలో చేరుతున్న వార్డు సభ్యులు

ఎల్కతుర్తి: రానున్న ఎన్నికల్లో రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని దండేపల్లి గ్రామంలోని బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 8 వ వార్డు సభ్యుడు గడ్డం రాజమౌళి, 9 వ వార్డు సభ్యుడు తిరుమల రాజ్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, గ్రామ అధ్యక్షుడు గొలిపెల్లి సంపత్, నాయకులు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మర్రి సురేందర్ పాల్గొన్నారు.

నీలిరంగు జెండా ఎగరడం ఖాయం



దేవన్నను సన్మానిస్తున్న బీఎస్పీ శ్రేణులు

ధర్మసాగర్: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ అధిక మెజారిటీతో గెలుపొంది నీలిరంగు జెండా ఎగరవేయడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకారపు దేవన్న ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పెద్ద పెండ్యాలలో గురువారం వివిధ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో బీఎస్పీ విజయం సాధించేందుకు ప్రతిఒక్కరూ పనిచేయాలని అన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. నియోజకవర్గంలోని 293 బూత్ కమిటీల్లో అందరిని బలోపేతం చేస్తూ రానున్న రోజుల్లో అన్ని మండలాల్లో పార్టీ సిద్ధాంతాన్ని తెలియచేస్తూ ముందుకు నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం దేవయ్యను సన్మానించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు చక్రపాణి, వివిధ మండలాల అధ్యక్షులు జలగం ప్రవీణ్, శ్రీకాంత్, మున్నా, సుమన్, నాయకుడు జిలకర రవికుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కు మూసుకోవాల్సిందే..!



బస్టాండ్ ఆవరణలో సంచరిస్తున్న పందులు

పరకాల: పట్టణంలోని స్థానిక బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు దుర్గంధం భరించలేక ముక్కులు మూసుకుంటున్నారు. పేరుకుపోయిన చెత్తా, చెదారంతో పాటు నిత్యం పందుల స్వైర విహారంతో స్థానిక బస్టాండ్ కంపుకొడుతోంది. గతంలో చెత్తా, చెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకున్న ఆర్టీసీ అధికారులూ.. ప్రస్తుతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పందుల సంచారంపై ఆర్టీసీ బస్టాండ్ సిబ్బంది చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పుడుతున్నారు. వర్షకాలం అవడంతో బహిరంగ మూత్ర విసర్జనతో పాటు పందుల సంచారంతో ప్రయాణికులు బస్టాండ్‌కి రావాలంటే జంకుతున్నారు. పరిశుభ్రత పాటించాలని ప్రచారం చేసే అధికారులు రోజు వందల మంది రవాణా కొనసాగించే బస్టాండ్ ఆవరణాన్ని పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహిస్తున్నారు. ఇప్పటికైనా పట్టించుకుని బస్టాండ్ ఆవరణాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న నియంత పాలన



రాస్తారోకో చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

పరకాల: రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన కొనసాగుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ జయంత్‌లాల్ విమర్శించారు. ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష చేపడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా గురువారం పట్టణంలో ఆ పార్టీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. సుమారు గంటసేపు రాస్తారోకో చేపట్టగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జాం అయింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిరంకుశ పాలనను సమాధి చేసేందుకు తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అక్రమ అరెస్టులకు భయపడేదిలేదని, కేసీఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి, నాయకులు పోశెట్టి శ్రీనివాస్, దంచనాల సత్యనారయణ, మరాఠీ నర్సింగరావు, చిలువేరు చిరంజీవి, మంద రామేశ్వర్, బండారి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో ఎంపికలు చేపట్టాలి



మాట్లాడుతున్న సాంబయ్య

ఐనవోలు: మండలంలో దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక ప్రజాక్షేత్రంలోనే పారదర్శకంగా జరుగాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యాకర సాంబయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితబంధును బీఆర్‌ఎస్‌లో పలుకుబడి కలిగిన నాయకులకు కేటాయిస్తున్నారని ఆరోపించారు. దళితుల్లో పేద వర్గాల వారికి పార్టీలకతీతంగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక జరిగేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగని పక్షంలో అన్ని పార్టీల దళితులందరూ ఏకమై చలో కలెక్టరేట్‌కు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి సునీల్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ప్రతాప్, బరిగల భాస్కర్, భరత్, రాజయ్య, ఆనందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా



పరామర్శిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

ఆత్మకూరు: ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి భరోసా కల్పించారు. మండలంలోని పెంచికలపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తడక కాంతమ్మ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కొంత ఆర్థిక సాయం అందించారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, చేనేతసెల్ కన్వీనర్ కందకట్ల సదానందం, మంగ మల్లికార్జున్, సమ్మయ్య, కిరణ్ ఉన్నారు.

శాయంపేట : మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు పరికరాల భూమయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి పరామర్శించారు. భూమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్‌లు సుమన్, రాజ్‌కుమార్, నాయకులు సత్యనారాయణ, రాకేష్, కమలాకర్ ఉన్నారు. అలాగే ప్రగతిసింగారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మాదం పైడి, గట్టయ్య తల్లి సమ్మక్క బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సమ్మక్క మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. సర్పంచ్ సుమలత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ జయపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు వేణు, నరేంద్రచారి, రఘోతంరెడ్డి, శ్రీను, రమేష్, కొమురయ్య, రాజు, సదయ్య పాల్గొన్నారు.

కుల అసమానతలను నిర్మూలించాలి



సభలో మాట్లాడుతున్న సరోజన

ఐనవోలు: కులాంతర వివాహం చేసుకున్న యువతి, యువకులకు రక్షణ చట్టం చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి(కేఏఎస్‌పీఎస్) రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018 సెప్టెంబర్ 14వ తేదీన మిర్యాలగూడ లో కుల దురహంకార హత్యకు గురైన పెరుమాళ్ల ప్రణయ్‌కి మండలంలోని వనమాల కనపర్తి గ్రామంలో ప్రణయ్ చిత్రపటానికి నివాళులర్పించి 5వ సంస్మరణ సభ నిర్వహించారు. తెలంగాణలో కుల దురహంకార హత్యలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణన్నారు. ఈ హత్యల వలన మహిళలే బాధితులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రణయ్ విషయంలో హత్య జరిగి 5 సంవత్సరాలు గడిచినప్పటికీ హంతకులకు శిక్షపడలేదన్నారు. కేఏఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజు, చక్రవర్తి అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు ఎలయ్య, ట్రైబల్ డెమోక్రటిక్ నాయకులు ఉదయ్‌సింగ్, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ క్రాంతి కిరణ్, నాయకులు బీకే సింధు, శరత్, చిన్న, ప్రమోద్, సావిత్రిభాయి పూలే మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కోశాధికారులు సరోజన, విజయ, శిరీష, విలాస్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదు

ఐనవోలు: బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని వైస్ ఎంపీపీ తంపుల మోహన్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎంపీపీ నివాసంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాజీ సీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేఆర్ నాగరాజు స్థానిక ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అతను చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎస్సైగా డిపార్ట్‌మెంట్‌లో చేరి సీపీగా ఎలా రిటైర్ అయ్యారో అందరికి తెలిసిన విషయమేనని ఎద్దేవా చేశారు. నాగరాజు చేసిన అక్రమ దందాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తప్పుడు విమర్శలతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం మానుకోవాలని కోరారు. ప్రజలందరూ 'అరూరి' వైపే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఎంపీపీ మార్నేని మధుమతి, మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతాంగ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

హన్మకొండ: తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు టీ.ఉప్పలయ్య అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ వార్షికోత్సవ సభను గురువారం నిర్వహించారు. అనంతరం సీపీఎం కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ 1944నుంచి 1951వరకు దోపిడీ, పీడన, వెట్టి చాకిరీ నిర్మూలనకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగానే నిజాం తలొగ్గాడని గుర్తుచేశారు. ఆనాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి 3 వేల గ్రామాలను విముక్తి చేసి 10లక్షల ఎకరాల భూపంపిణీ చేశారని వివరించారు. నాటి చరిత్రను నేడు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు వక్రీకరించడం సిగ్గుచేటని విమర్శించారు.

కొలువుదీరేందుకు గణనాథుల ముస్తాబు



ఎల్కతుర్తిలో వినాయక విగ్రహాలను బుకింగ్ చేసుకుంటున్న నిర్వాహకులు

ఈనెల 18 వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో విగ్రహాలు రెడీ అవుతున్నాయి. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు వారంరోజుల నుంచి ముందస్తుగా బుకింగ్‌లు చేసుకుంటున్నారు. ఒక్కో విగ్రహం 5 నుంచి 10 ఫీట్ల ఎత్తుతో ఉండగా, ఒక్కో విగ్రహానికి రూ. 6 నుంచి రూ. 18 వేల వరకు ధర ఉన్నట్లు నిర్వహకుడు రమేష్‌నాయక్ తెలిపారు. – ఎల్కతుర్తి

ఇరుముడితో వెళ్లి నక్షత్రదీక్ష విరమణ



ఇరుముడితో వెళ్తున్న నక్షత్రదీక్షాపరులు

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో 27 రోజుల పాటు నక్షత్రదీక్ష చేపట్టి నియమనిష్ఠలు పాటించిన దీక్షాపరులు గురువారం విరమణ చేశారు. సమీప గుట్టపైఉన్న వీరభద్రస్వామి ఆలయం వద్దకు ఇరుముడితో వెళ్ళి స్వామివారికి నారికేలములు సమర్పించి దీక్ష విరమణ చేశారు. అర్చకులు రాజయ్య, గురుస్వామి రాంబాబు, శ్రీకాంత్, శివకుమార్, సదానందం, వీరభద్రయ్యలతో పాటు భక్తులు తదితరులు ఉన్నారు.